# సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.13-08-2018 సోమవారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది.02-08-2018. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/140- ది.17-05-2018 గురువారం నాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/141- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/142- విజయవాడ నగరపాలక సంస్థలో పని చేసిన శ్రీ లాల్ బహదూర్, వాచ్ మేన్ ఏక కాలములో విజయవాడ నగరపాలక సంస్థలో మరియు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారల దేవస్థానములో పని చేసినందున వారికి క్రమశిక్షణా చర్యగా ఏడు వార్షిక ఇంక్రిమెంట్లను శాశ్వత ప్రాతిపదికపై నిలుపుదల చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులు Rc.C2-9635/98, dt.19-12-2002 పై సదరు ఉద్యోగి అప్పీలు చేయగా, అప్పిలేట్ అథారిటీ వారైన విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ వారు వారి తీర్మానము నెం.222, తేది.26-09-2003 నందు క్రమశిక్షణా చర్యను రెండు వార్షిక ఇంక్రిమెంట్లను శాశ్వత ప్రాతిపదికపై నిలుపుదల చేయు విధముగా తగ్గిస్తూ సస్పెన్షను కాలమును అర్హత గల సెలవుగా మంజూరు చేయవలసినదిగా నిర్ణయించిన తీర్మానమును చదవడమైనది.

అందుపై, సదరు తీర్మానమును HMC Act-1955 నందలి 679 (A) నిబంధన ప్రకారం రద్దుపరచవలసినదిగా ప్రభుత్వం వారిని కోరిన అప్పీలుపై ప్రభుత్వం వారు, క్రమశిక్షణా చర్యను తగ్గిస్తూ నిర్ణయించిన కౌన్సిల్ వారి తీర్మానము నెం.222, తేది.26-09-2003ను ఎందుకు రద్దుపరచరాదో కారణములను తెలుపవలసినదిగా కోరిన ప్రభుత్వ మెమో నెం.18041/D1/2008-09, తేది.30-04-2013ను పురస్కరించుకొని కౌన్సిల్ వారు వారి తీర్మానము నెం.187, తేది.24-05-2013 నందు క్రమశిక్షణా చర్యను తగ్గిస్తూ కౌన్సిల్ వారు చేసిన తీర్మానము నెం.222ను రద్దుపరచుటకు ఆమోదము తెలిపినారు.

అందుపై, ప్రభుత్వము వారు సదరు కేసు పూర్వాపరములను పరిశీలించిన పిదప శ్రీ లాల్ బహదూర్, వాచ్ మేన్ కు విధించిన క్రమశిక్షణా చర్యను రెండు వార్షిక ఇంక్రిమెంట్లను శాశ్వత ప్రాతిపదికపై నిలుపుదల చేయు విధంగా తగ్గిస్తూ నిర్ణయించిన కౌన్సిల్ వారి

తీర్మానము నెం.222, తేది.26-09-2003ను రద్దు చేస్తూ వారికి పూర్వము విధించిన పనిష్మెంట్ అనగా ఏడు వార్షిక ఇంక్రిమెంట్లను శాశ్వత ప్రాతిపదికపై నిలుపుదల చేయుటకు జారీ చేసిన ఉత్తర్వులను ఖరారు చేస్తూ సదరు ఉత్తర్వులు అమలు చేయుటకు తగు చర్యలు గైకొనవలసినదిగాను మరియు వారికి పింఛను లాభములను మంజూరు చేయవలసినదిగా ఆదేశిస్తూ జారీ చేసిన G.O.Ms.No.51, dt.01-02-2018ను చదవడమైనది.

కావున, G.O.Ms.No.51, dt.01-02-2018ను రికార్డు చేయు నిమిత్తము మరియు ప్రభుత్వము వారి ఉత్తర్వులను అమలు చేయుటకుగాను కౌన్సిల్ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C2-9635/98)

4/143- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన లోకల్ కోర్టుల యందు కేసులు వాదించుటకు గాను, శ్రీమతి పోలవరపు దుర్గా ఝాన్సీ రాణి, అడ్వకేట్ గారిని స్టాండింగ్ కౌన్సిలుగా 3 సంవత్సరములు కాలము నియమించుచూ G.O.Rt.No.138 Law (G) Department, dt.22-05-2018 ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు ఉత్తర్వులు జారీ చేసినారు.

చార్జీ తీసుకొనిన నాటి నుండి 3 సంవత్సరములు లేక వారి సర్వీసు రద్దు పరచుట ఏది ముందు అయితే అప్పటి వరకు నియమించినారు. G.O.Rt.No.798, dt.02-05-07 ప్రకారము అడ్వకేటు ఫీజులు చెల్లించవలసియున్నది.

G.O.Rt.No.138 Law (G) Department, dt.22-05-2018 గల ప్రభుత్వ ఉత్తర్వులను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.L3-122362/18)

5/144- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 పరిధిలోని 6వ డివిజన్ నందు విశాలాంధ్ర వెనుక రోడ్డుకు విశాలాంధ్ర మెయిన్ రోడ్డు నుండి భగత్ సింగ్ రోడ్డు వరకు సిమెంట్ రోడ్డుగా అభివృద్ధి పరచుటకు నగరపాలక సంస్థ కమీషనరు గారిని విజయవాడ తూర్పు నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీ గద్దె రామమోహన్ గారు కోరియున్నారు. సదరు రోడ్డు చిన్నది అగుట వలన ఆ రోడ్డులో నివసించు ప్రజలు నడవడానికి కూడా ఇబ్బందులు పడుచున్నారు. నగరపాలక సంస్థ కమీషనరు గారి ఆదేశాల మేరకు ఆ రోడ్డును వెడల్పు చేసి సిమెంట్ రోడ్డుగా అభివృద్ధి పరచుటకు సదరు అంచనాలు రూ.68,85,000/-తో తయారు చేయడమైనది. కావలసిన మొత్తము రూ.68,85,000/-ను విజయవాడ నగరపాల సంస్థ జనరల్ నిధుల నుండి ఖర్చు పెట్టుటకు గాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీస్ వారి ప్రతిపాదన చదవడమైనది.

(Rc.EE-III/128032/2018)

6/145- విజయవాడ నగరపాలక సంస్థ నందు మేనేజర్-1, రెవిన్యూ ఆఫీసర్-1, అకౌంటెంట్-1 మరియు అడిషనల్ అకౌంటెంట్-1 పోస్టులు మంజూరు కాబడి ఉన్నవి.

ప్రస్తుతము అసిస్టెంట్ కమీషనర్ పోస్టులలో ఒకటి ది.31-12-2017 నాటికి మరొకటి ది.30-04-2018 నాటికి పదవీ విరమణ కారణముగా 2 ఖాళీలు ఎర్పడినవి. భవిష్యత్తులో నగరపాలక సంస్థ గ్రేటర్ స్థాయి పొందే అవకాశము ఉన్నందున మరియొక 3 లేదా 4 అసిస్టెంట్ కమీషనర్ పోస్టుల ఆవశ్యకత ఉండే అవకాశము ఉన్నందున మరియు మునిసిపల్ కమీషనర్ గ్రేడ్-II పోస్టుల భర్తీ కొరకు ఫీడర్ కేటగిరి అయిన మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్, అకౌంటెంట్, అడిషనల్ అకౌంటెంట్ మరియు సుపెరింటెండెంట్లుగా పని చేయుచున్న వారి నుండి 3 సంవత్సరములు నిండిన గ్రాడ్యుయేషన్ విద్యార్హత కలిగిన వారి జాబితాను డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్ర ప్రదేశ్, గుంటూరు వారికి పంపినందున సదరు పోస్టుల భర్తీ మూలముగా షుమారుగా మరియొక 3 లేదా 4 పోస్టులు వచ్చు అవకాశము ఉన్నది. కావున, షుమారుగా 8 ఖాళీలు ఏర్పడవచ్చును.

సదరు పోస్టులను ఫీడర్ కేటగిరి అయిన సుపెరింటెండెంట్ క్యాడరు నుండి సీనియారిటీపై పదోన్నతి ఇవ్వవలసియున్నది. సదరు పోస్టులు 28940-78910 (RPS-2015) పే స్కేల్స్ నందు కలవు.

సదరు ఖాళీలు భర్తీ చేసుకొనుటకు అనుమతిస్తూ, డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్ర ప్రదేశ్, గుంటూరు వారి లేఖ Roc.No.2803/2011/K3, తేది.30-12-2013న ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారము సదరు పోస్టులను భర్తీ చేయుటకు అనుమతించి యున్నారు.

సదరు పోస్టులు సూపరింటెండెంట్ పోస్ట్ కంటే పై క్యాడర్ అయినందున కౌన్సిలు వారి ఆమోదము అయిన తర్వాత నియామకము చేయవలసి ఉన్నది.

సదరు ప్రమోషన్ పోస్టులు అయిన మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్, అకౌంటెంట్, అడిషనల్ అకౌంటెంట్ క్యాడరు సంఖ్య ప్రతిదానికి 1 గా ఉన్నందున SC, ST అడిక్వసి ప్రశ్న ఉత్పన్నము కాదు.

కనుక పై నిబంధన మేరకు సదరు పోస్టులకు ఫీడరు కేటగిరి అయిన మేరకు సదరు సూపరింటెండెంట్లుగా పనిచేయుచున్న వారి నుండి సీనియారిటీపై ఈ క్రింది 9 మందితో కూడిన జాబితాను కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

| S. No. | Name of the Employee | Date of Birth | Date of Appointment as Superin-tendent | Social Status | Educational Qualification | Whether Account Test passed | Whether Disciplinary Cases pending | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Sri M.Rajkumar | 02-03-1962 | 06-12-2012 | BC-D | Inter | Passed | Charges Pending | - |
| 2 | Sri P.Ramatheerdha | 04-01-1959 | 27-08-2014 | OC | SSC , ITI | Passed | Charges Pending | On long leave since last one year. |
| 3 | Smt. P.Kalyani | 21-04-1961 | 27-08-2014 AN | OC | BA | Passed | Charges Pending | - |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 4 | Sri C.Venkateswara Rao | 23-03-1962 | 30-08-2014 | BC-B | B.Sc., M.A., L.L.B., L.L.M. | Passed Also passed Account Test for Subordinate Officers Part-I & II | No | - |
| 5 | Sri D.Venkateswara Rao | 14-03-1963 | 30-08-2014 | OC | B.Com | Passed | No | - |
| 6 | Sri B.Srinivasa Rao | 15-04-1965 | 30-08-2014 | BC-D | M.A. | Passed | No | - |
| 7 | Sri G.Anjaneyulu | 15-06-1959 | 28-08-2014 AN | SC | B.A., L.L.B. | Passed | Charges Pending | - |
| 8 | M.Vijayalakshmi | 12-10-1962 | 15-05-2015 AN | OC | B.Com | Passed | - | - |
| 9 | K.V.Ramana | 01-01-1962 | 15-05-2015 AN | OC | M.A. | Passed | - | - |

కావున భవిష్యత్తులో ఏర్పడబోయే మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్, అకౌంటెంట్ మరియు అడిషనల్ అకౌంటెంట్ పోస్టులను భర్తీ చేసుకొనుటకు గాను పై 9 మందితో కూడిన ప్యానల్ ను కౌన్సిల్ వారి ముందించిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C1-2349/93 E.No.12698).

7/146- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము **G.O.Ms.No.27, HM & FW (G1) డిపార్టుమెంటు తేది: 16-03-2018** ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థలో కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేయుచున్న 11 మంది ఆయుర్వేదిక్ డాక్టర్లకు సదరు ప్రభుత్వం వారి ఉత్తర్వులలో కాంట్రాక్టు పద్ధతిపై నియమించిన డాక్టర్లకు నెలకు రూ.27,000/-లు చొప్పున హానరోరియం చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జారీచేసియున్నారు.

కావున ప్రస్తుతం విజయవాడ నగరపాలక సంస్థ, వివిధ హెల్త్ సెంటర్లలో స్టాండింగ్ కమిటీ తీర్మానము సెం.467, తేది.08-02-2017 మరియు G.O.Rt.No.551, MA&UD (D2) Department, dt.01-08-2017 విషయమును కౌన్సిల్ తీర్మానము సెం.207, తేది.15-09-2017 ద్వారా నియమించబడి నెలకు రూ.18,000/-లు హానరోరియం పొందుచూ విధులు నిర్వహించుచున్నారు.

<u>అర్బన్ హెల్త్ సెంటర్ల లో వున్న డాక్టర్ల వివరములు:</u>

| Sl. No. | Name of the Medical Officer | OP Timings | Date of joining in VMC | Qualification | Place |
|---|---|---|---|---|---|
| 1 | Dr.V.Aruna Kumari | 8 am to 12 pm and 3 pm to 5 pm | 12-01-2007 | BAMS -1987 | Durgapuram & I/c Mutyalampadu |
| 2 | Dr.V.Murali Mohan | | 01-10-2009 | BAMS -1987 | Singh nagar |
| 3 | Dr.V.Suseela | | 20-10-2010 | BAMS -1988 | Vidyadharapuram |
| 4 | Dr.D.Razia | | 01-07-2011 | BAMS -2006 | Rajiv Nagar |
| 5 | Dr.P.Ravindra Babu | | 18-11-2012 | BAMS -1991 | Kothapeta |
| 6 | Dr.N.Dharani Kumar | | 01-07-2012 | BAMS -2000 | Hanumanpet |
| 7 | Dr.Ch.Prathima | | 16-10-2014 | BAMS -2011 | Seethannapeta |
| 8 | Dr.G.G.Manoj | | 06-12-2014 | BAMS -1987 | Rajarajeswaripeta |
| 9 | Dr.M.Satyanarayana | | 06-09-2015 | BAMS -1994 | Labbipeta |
| 10 | Dr.P.V.Bhavani Durga Prasad | | 29-02-2016 | BAMS -1987 | Ramalingeswara Nagar |
| 11 | Dr.V.Sai Neela Kumari | | 10-04-2012 | BMSH -1986 | Wynchipeta |

**కావున** 11 మంది కాంట్రాక్టు డాక్టర్లు నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ఆయుర్వేదిక్ 11 డిస్పెన్సరీస్ నందు దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న ప్రజలకు వైద్య సేవలు **అందించుచున్న విషయమును గమనించి G.O.Ms.No.27, HM & FW (G1) డిపార్టుమెంటు తేది:16-03-2018** ప్రకారము పై పట్టికలో తెలిపిన 11 మంది కాంట్రాక్టు డాక్టర్లకు సదరు **G.O.** ప్రకారము ప్రభుత్వం వారి ఉత్తర్వుల ననుసరించి నెలకు హానరోరియం రూ.18,000/-లు నుండి రూ.27,000/-లకు పెంపుదల చేయుటకు గాను సదరు విషయము స్థాయీ సంఘము వారి ముందు ఉంచగా స్థాయీ సంఘము నెం.182, dt.17-07-2018 నందు ఈ అంశమును కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది. కావున సదరు విషయముపై ఆఫీసు వారి సూచన చదవడమైనది .

(Rc.F1-157960/2016)

**<u>శ్రీమతి కోసూరు శైలజ, 20వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

8/147- ఖాజా వెంకటేశ్వర రావు స్కూల్ నందు మరియు అబ్దుల్ కలాం ఉర్దూ స్కూల్ నందు స్వీపర్లు మరియు వాచ్ మెన్ లేరు. కావున, ఆ స్కూల్స్ నందు కొత్త వారిని ఎవరినైనా ఏర్పాటు చేయవలెనని ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

9/148- విజయవాడ నగరంలో వన్ టౌన్ ప్రాంతంలో ఉన్న షుమారు 8 డివిజన్ల పేద, మధ్య తరగతి ప్రజానీకం షేక్ రాజా సాహెబ్ నగరపాలక సంస్థ హాస్పటల్ వైద్య సేవలు పొందుచున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సదరు హాస్పటల్ ని "మినీ జనరల్ హాస్పటల్" గా అభివృద్ధిపరచుటకు తగిన ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ హాస్పటల్ ను తగిన రీతిలో అభివృద్ధి చర్యలు చేపట్టబడలేదు. దీనివలన పేద, మధ్య తరగతి ప్రజలు అన్ని రకాల వైద్య సేవలు పొందలేక పోవుచున్నారు. కావున, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి షేక్ రాజా సాహెబ్ నగరపాలక సంస్థ హాస్పటల్ ని "మినీ జనరల్ హాస్పటల్" గా పూర్తి స్థాయిలో అభివృద్ధిపరచుటకు తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

10/149- విజయవాడ నగరంలోని 59 డివిజన్లలో అర్హులైన లబ్దిదారులు వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్లు పొందుటకు దరఖాస్తు చేయుచున్నారు. కానీ ఆ దరఖాస్తులు NTR భరోసా పథకమునకు అనుసంధానముగా ఆన్ లైన్ ద్వారా నమోదు జరగకపోవడం, చేసిన దరఖాస్తులన్నియూ నిరుపయోగంగా ఉండుట వలన పెన్షన్లు శాంక్షన్ కాని లబ్దిదారులందరూ నగరపాలక సంస్థ కార్యాలయం చుట్టూ తిరుగుచున్నారు.

కావున, వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్లు పొందుట కొరకు లబ్దిదారులు సమర్పించిన దరఖాస్తులన్నింటినీ వెంటనే NTR భరోసా పథకమునకు అనుసంధానం అగునట్లు ఆన్ లైన్ ద్వారా నమోదు ప్రక్రియ చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ బొండా ఉమా మహేశ్వరరావు, ఎం.ఎల్.ఏ., విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం వారి ప్రతిపాదన:</u>**

11/150- 53వ డివిజను అజిత్ సింగ్ నగర్ ప్రాంతము నందు ఎంతో మంది పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు నివసిస్తున్నారు. అజిత్ సింగ్ నగర్ ఏర్పడిన నాటి నుంచి ఎన్నో కష్ట నష్టాలను ఓర్చుకుని ఇక్కడే జీవనం సాగిస్తున్నారు. ఈ ప్రాంత ప్రజలకు వారి పిల్లల వివాహములు మరియు ఎటువంటి కార్యక్రమాలు జరుపుకొనుటకు గాని అందుబాటులో అనువైన కళ్యాణమండపం లేదు. ప్రజల అవసరార్ధము 53వ డివిజను అజిత్ సింగ్ నగర్ నందు ఎస్.సి. సబ్ ప్లాన్ నిధుల నుండి రూ.1.15 కోట్లు తో కళ్యాణమండపం నిర్మించడం జరిగినది.

ఈ ప్రాంతములో దాదాపు 40 సంవత్సరములుగా నివసిస్తున్న ఎస్.సి. కులాల అభ్యున్నతి కోసం పని చేస్తున్న ఎస్.సి. సీనియర్ నాయకుడు శ్రీ బూదాల ఆదాము ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితుడు మరియు ప్రతినిత్యము ప్రజలకు అందుబాటులో ఉంటూ నిస్వార్ధంగా ప్రజాసేవ కోసం పాటుబడుచూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఈ కళ్యాణమండపం

కార్యరూపం దాల్చి నిర్మాణం పూర్తిచేయుటలో శ్రీ బూదాల ఆదాము గారి ఎనలేని కృషి ఉన్నది. ఈ ప్రాంత ప్రజలు నూతనముగా నిర్మించబడిన ఎస్.సి. కళ్యాణమండపమునకు శ్రీ బూదాల ఆదాము పేరు పెట్టవలసినదిగా కోరుచున్నారు.

కావున, ఈ ప్రాంత ప్రజల అభీష్టం మేరకు మరియు ఎస్.సి. సీనియర్ నాయకుడు శ్రీ బూదాల ఆదాము గారి నిస్వార్ధమైన ప్రజాసేవకు గుర్తింపుగా 53వ డివిజను అజిత్ సింగ్ నగర్ నందు నూతనముగా నిర్మిచబడిన ఎస్.సి. కళ్యాణమండపమునకు శ్రీ బూదాల ఆదాము గారి పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు, 42వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

12/151- విజయవాడ నగర ప్రజలపై మంచినీరు, డ్రైనేజీలపై ప్రతి సంవత్సరం 7% పెరుగుచున్నది. దానిని వెంటనే తగ్గించవలసినదిగా కోరుచూ రాష్ట్ర ప్రభుత్వానికి పంపించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

13/152- విజయవాడ నగరపాలక సంస్థ ప్రతి ఆరు నెలలకు బదులుగా సంవత్సరమునకు ఇంటిపన్ను నోటీసు ఇచ్చుచున్నారు. దానిలో వడ్డీ కలిపి వచ్చుచున్నది. దీనివలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు. కావున, పాత విధానములోనే నోటీసులు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ గండూరి మహేష్, 47వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

14/153- 47వ డివిజను నందు గల దమ్మాలపాటి రామారావు మార్కెట్ నందు కొన్ని షాపులు పూర్తిగా శిధిలమైపోయినవి. వాటి ప్లేసులో కొత్త షాపులను నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

15/154- 47వ డివిజను నందు అంతిమ యాత్ర భవనము నిర్మించడము జరిగినది. సదరు నిర్మాణాన్ని నిర్వహణ నిమిత్తము ఉచితముగా నిర్వహించుటకు సత్య హరిచంద్ర వెల్ఫేర్ సొసైటీ వారికి ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

16/155- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నందు ఎన్నో కోర్టు కేసులు పెండింగులో ఉన్నవి. కొత్త కేసులు వచ్చుచున్నవి. ఈ కేసులను సదరు న్యాయవాదులతో కలసి పరిశీలించు విధముగా కార్పోరేటర్లతో కలిపి ఒక అడ్ హాక్ కమిటీని వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

17/156- 47వ డివిజను నందు రజక కుటుంబాలు కలవు. వారు వారి వృత్తిని నిర్వహించుటకు సత్యనారాయణపురం వాటర్ ట్యాంక్ నందు దోభి ఘాట్ నిర్మించుకొనుటకు వాషర్ మెన్ ఫెడరేషన్ వారికి అనుమతిని ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

18/157- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో AP అర్బన్ హౌసింగ్ పథకం మరియు ప్రధాన మంత్రి గృహ నిర్మాణ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం శాంక్షన్ చేయు గృహాలలో కొన్నింటిని నగరపాలక సంస్థ పారిశుద్ధ్య విభాగములో అతి తక్కువ వేతనముతో పని చేస్తున్న డ్వాక్రా, CMEY, కాంట్రాక్టు కార్మికులలో అర్హులైన వారికి కేటాయించుటకు అప్లికేషన్లు వారి నుండి స్వీకరించి వారికి నివాస గృహాలు ఏర్పాటు చేయుటకు తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

19/158- విజయవాడ నగరపాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షణ్ లో దేశములో 4వ స్థానం పొంది అవార్డును అందుకోవడం శుభ సూచకం. మేయరుగారు, కమీషనరు గారు మరియు ముఖ్య అధికారులు ఈ అవార్డు రావడానికి కష్టపడి పని చేసినారు. దీనిని అభినందిస్తున్నాను. మరియు "గౌ.ప్రధాన మంత్రి నరేంద్ర మోడి" గారి చేతులు మీదుగా ఈ అవార్డు అందుకోవడం విజయవాడ నగరపాలక సంస్థ స్థాయిని పెంచడం జరిగినది. కనుక, ఈ గర్వ కారణమునకు రానున్న రోజుల్లో ఇంతకన్నా ఎక్కువ స్థాయిలో విజయవాడ నగరపాలక సంస్థ అన్ని రంగాలలో అవార్డులు పొందాలని కోరుకుంటున్నాను.

20/159- రానున్న రోజుల్లో ఏ ఏ నగరపాలక సంస్థలు ఈ యొక్క అవార్డులు పొందినవో వాటిని అధ్యయనం చేయుటకు విజయవాడ నగరపాలక సంస్థ కార్పోరేటర్లు మరియు అధికారులతో సందర్శించుటకు ఒక బృందాన్ని అనుమతించుటకు కౌన్సిల్ నందు ప్రతిపాదించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి నాగోతి నాగమణి, 31వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

21/160- 31వ డివిజనులో కె.ఎల్.రావు నగర్ అవుట్ ఫాల్ డ్రైను నిమిత్తము 2014వ సంవత్సరములో కె.ఎల్.రావు నగర్ చిన్న చర్చి రోడ్డు ఓం శక్తి గుడి దగ్గర ఉన్న నివాసితులను తొలగించినారు. సదరు తొలగించిన నివాసితుల మధ్యలో చర్చి ఉన్నది. ఆ చర్చిని కూడా తొలగించినారు. తొలగించిన చర్చి స్థానంలో మరల స్థలము ఇస్తామని అప్పటి టౌన్ ప్లానింగ్ సిటీ ప్లానర్ గారు హామీ ఇచ్చినారు. కానీ ఇప్పటివరకు సదరు చర్చికి స్థలము ఇవ్వలేదు.

కావున, పై విషయములన్నియు పరిశీలించి పైన తెలిపిన చర్చికి కె.ఎల్.రావు నగర్ అవుట్ ఫాల్ డ్రైను ప్రక్కన ఖాళీ స్థలములో అనుమతి ఇప్పించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ పిన్నంరాజు త్రిమూర్తిరాజు, 46వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

22/161- 46వ డివిజను ముత్యాలంపాడు నందు BC లకు కమ్యూనిటీ హాలు కావలయునని ఎంతో కాలంగా ఆ ప్రాంత ప్రజలు కోరుచున్నారు. కావున, వారికి డివిజన్ నందు మెహర్ బాబా మందిరం ప్రక్కన గల స్థలం కేటాయించినట్లైతే వారు దాతల సహాయంతో నిర్మాణం చేసుకొనగలమని కోరుచున్నారు. కావున, వారికి స్థలం కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

23/162- 46వ డివిజను ముత్యాలంపాడు నందు గల డ్రైనేజీ పంపింగ్ స్టేషన్లో ఖాళీగా ఉన్న కొంత స్థలమును క్రొత్త సబ్-స్టేషన్ నిర్మాణం కొరకు ఇవ్వవలసినదిగా కోరుచున్నాను. దీనివలన 46, 44 డివిజన్ల ప్రజలకు పవర్ సప్లై లో ఎటువంటి అంతరాయము లేకుండా ఉండును. కావున, సబ్-స్టేషన్ నిర్మాణం కొరకు స్థలం కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బొండా ఉమా మహేశ్వరరావు, ఎం.ఎల్.ఏ., విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం వారి ప్రతిపాదన:**

24/163- 59వ డివిజను కుందా వారి కండ్రిక, కండ్రిక ప్రాంతములో క్రిస్టియన్ మైనారిటీలు ఎక్కువ సంఖ్యలో నివసిస్తున్నందున వారు ప్రార్ధనలు చేసుకొనుటకు పలు ఇబ్బందులకు గురి అవుతూ దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తున్నదని స్థానిక క్రిస్టియన్ మైనారిటీలు సమస్యను నా దృష్టికి తీసుకురావటం జరిగినది. కండ్రిక కాలనీలో నిరుపయోగముగా ఉన్న VMC వారి ఖాళీ స్థలము (Plot No.2208) క్రిస్టియన్ మైనారిటీలకు ప్రార్ధనా మందిరము నిర్మాణము కోసం కేటాయించినట్లైతే వారికి ఉపయోగకరంగా ఉంటుందని తెలియచేసినారు.

కావున 59వ డివిజన్ కుందా వారి కండ్రికలో ఉన్న క్రిస్టియన్ మైనారిటీల అభీష్టం మేరకు కండ్రిక కాలనీలో నిరుపయోగముగా ఉన్న VMC వారి 42 గజాల ఖాళీ స్థలము (Plot No.2208) క్రిస్టియన్ మైనారిటీలకు ప్రార్ధనా మందిరము నిర్మాణము కొరకు కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన:**

25/164 59వ డివిజను కుందా వారి కండ్రిక, కండ్రిక ప్రాంతములో క్రిస్టియన్ మైనారిటీలు ఎక్కువ సంఖ్యలో నివసిస్తున్నందున వారు ప్రార్ధనలు చేసుకొనుటకు పలు ఇబ్బందులకు గురి అవుతూ దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తున్నందున స్థానిక క్రిస్టియన్ మైనారిటీలు సమస్యను నా దృష్టికి తీసుకురావటం జరిగినది. కావున కండ్రిక కాలనీలో నిరుపయోగముగా ఉన్న VMC వారి 42 గజాల ఖాళీ స్థలము (Plot No.2208) స్థలమును క్రిస్టియన్ మైనారిటీలకు ప్రార్ధనా మందిరము నిర్మించుకొనుటకు కేటాయించినట్లైతే వారికి ఉపయోగకరంగా ఉంటుందని తెలియచేసినారు. కావున 59వ డివిజన్ కుందా వారి కండ్రికలో ఉన్న క్రిస్టియన్ మైనారిటీల అభీష్టం మేరకు కండ్రిక కాలనీలో నిరుపయోగముగా ఉన్న VMC వారి 42 గజాల ఖాళీ స్థలమును (Plot No.2208) క్రిస్టియన్ మైనారిటీలకు ప్రార్ధనా మందిరము నిర్మాణము కొరకు కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

26/165- విజయవాడ నగరపాలక సంస్థ పారిశుద్ధ్య విభాగములో పని చేస్తున్న డ్వాక్వా, సి.ఎం.ఇ.వై. కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ ఫలితముగా విజయవాడ నగరపాలక సంస్థ "స్వచ్ఛ సర్వేక్షణ్" స్కీములో ప్రత్యేక అవార్డులు పొందడం జరిగినది. శానిటేషన్ కార్మికుల శ్రమ ఫలితంగానే గతంలో అనేక అవార్డులు పొంది విజయవాడ నగరపాలక సంస్థకు మంచి గుర్తింపు లభించింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నగరంలో పేద ప్రజలకి శాశ్వత గృహాలు కేటాయించుటకు నిర్ణయించిన కొన్ని గృహాలు నగరంలో నివాసితులు మరియు శానిటేషన్ కార్మికులకు కేటాయించుటకు తగు చర్యలు చేపట్టి వారి శ్రమకు తగిన న్యాయం చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ బొండా ఉమా మహేశ్వరరావు, ఎం.ఎల్.ఏ., విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం వారి ప్రతిపాదన:**

27/166- విజయవాడ మధ్య నియోజకవర్గ పరిధిలో వివిధ డివిజన్లలో బందరు, ఏలూరు మరియు రైవస్ కాలువల వద్దున గల దోభి ఘాట్లు అన్నీ నిరుపయోగముగా ఉన్నాయి. నియోజకవర్గ పరిధిలో గల రజకులకు ఉపయోగార్ధం చాలా కాలం క్రితం ఈ ఘాట్లను నిర్మించడం జరిగినది. విజయవాడ రజక ఫెడరేషన్ సభ్యులు మరియు స్థానికంగా నివసిస్తున్నటువంటి రజకులు వారి అవసరార్ధము నియోజకవర్గంలో వివిధ డివిజన్లలో 6 కొత్త దోభి ఘాట్లు నిర్మించవలసినదిగా కోరియున్నారు. ఈ కొత్త దోభి ఘాట్ల నిర్మాణమునకు అగు వ్యయము ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దోభి సహకార సమాఖ్య ద్వారా నిధులు మంజూరు చేయబడును. కావున, విజయవాడ మధ్య నియోజకవర్గంలో ఈ క్రింద తెలియచేయబడిన ప్రదేశములలో క్రొత్త దోభి ఘాట్లు నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

| వ. నెం. | డివిజన్ నెం. | ప్రదేశము |
|---|---|---|
| 1 | 21 | బందరు లాకుల వంతెన వద్ద |
| 2 | 43 | దుర్గాపురం పార్క్ ప్రక్కన |
| 3 | 44 | గులాబీ తోట కృష్ణుడు గుడి ప్రక్కన |
| 4 | 45 | మధురానగర్ ఫ్లై-ఓవర్ బ్రిడ్జి క్రింద |
| 5 | 47 | సత్యనారాయణపురం వాటర్ ట్యాంక్ ప్రక్కన ఏలూరు కాలువ ఒడ్డున |
| 6 | 56 | H-Block కమ్యూనిటీ హాల్ ఎదురుగా |

**శ్రీమతి ఎరుబోతు శ్రావణి, 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

28/167- 52వ డివిజను నందు ప్రస్తుతము ఒక రిజర్వాయర్ ఉన్నది. దాని యందు నీటిని 49, 52వ డివిజన్ల నందలి ప్రజలు వినియోగించుకొనుచున్నారు. ప్రస్తుతము నా డివిజన్ పరిధిలో అనేక నూతన నిర్మాణాలు, గృహ సముదాయాలు ఏర్పడినవి. ప్రస్తుత వినియోగములో ఉన్న రిజర్వాయర్ల సామర్ధ్యము 2 డివిజన్లకు సరిపోవుట లేదు. కావున, ఆర్.ఆర్.పేటలో ఉన్న రిజర్వాయర్ నకు కేటాయించిన స్థలము నందు వేరొక రిజర్వాయర్ నిర్మించవలసినదిగా ప్రతిపాదన కౌన్సిల్ ముందుకు తీసుకువచ్చుచున్నాను. కావున, ఈ ప్రతిపాదనను సత్వరమే ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

29/168- న్యూ రాజరాజేశ్వరీ పేట 52వ డివిజన్ నుండి 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీ పేటకు వెళ్ళు దారిలో రైల్వే గేటు ఉన్నందున గేటు వేయటం వలన గంటల తరబడి ట్రాఫిక్ ఆగిపోవుచున్నది. ఈ ప్రాంతము నుండి రోజు వేలాది మంది సిటీలోకి వెళుతుంటారు. సింగ్ నగర్ ఫ్లై-ఓవర్ ప్రక్కన R.U.B వేసియున్నారు. అదేవిధముగా, కొత్త రాజరాజేశ్వరీ పేట నుండి పాత రాజరాజేశ్వరీ పేటకు వెళ్ళు మార్గములో కూడా R.U.B వేయవలసినదిగా కోరుచున్నాను.

30/169- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఆంధ్ర రాష్ట్రము నందు పేద వర్గాల ఆకలి తీర్చేందుకు ధృడమైన సంకల్పంతో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరుగుచున్నది. దీనిలో భాగముగా విజయవాడలో కొన్ని అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసినారు. విజయవాడ నగరములో అత్యంత పేద వర్గాలు నివాసము ఉంటున్న 52వ డివిజను కొత్త రాజరాజేశ్వరీ పేట నందు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి ఈ ప్రాంతములో నివాసం ఉంటున్న పేద వర్గాల ఆకలి తీర్చుటకు 52వ డివిజనులో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాము.

**శ్రీ ముప్పా వెంకటేశ్వరరావు, 42వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

31/170- విజయవాడ నగరపాలక సంస్థ నిర్వహించుచున్న (3) స్విమ్మింగ్ పూల్స్ మరియు జిమ్ ల నందు పని చేయు టెంపరరీ వర్కర్లకు ఇచ్చు జీతములు అతి తక్కువగా రూ.6,000/-లుగా ఉన్నవి. వారికి అవుట్ సోర్సింగ్ వారికి ఇచ్చునట్లు జీతాలు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి కె.దుర్గా భవాని, 51వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

32/171- 51వ డివిజన్ లోని ప్రజలకు చిన్న చిన్న ఫంక్షన్స్ చేసుకోవడానికి దగ్గరలో ఎటువంటి కళ్యాణమండపం కానీ, కమ్యూనిటీ హాల్ కానీ, లేకపోవుట వలన ఇబ్బంది పడుతున్నారు. అలాగే మా డివిజన్ లో SC Community వారు ఎక్కువగా ఉన్నారు. కావున, సి.కె.రెడ్డి మెయిన్ రోడ్ లోని నాయీ బ్రాహ్మిన్స్ కమ్యూనిటీ హాల్ ప్రక్కనే ఉన్న ఖాళీ స్థలంలో SC Community Hall ను కట్టించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

33/172- 51వ డివిజన్ లో గ్యాస్ పైప్ లైన్ వేయుటకు ఇంద్ర ప్రస్థ గ్యాస్ ఏజెన్సీ వారు రోడ్లు తవ్వేస్తున్నారు. డివిజన్ అంతా వేయడం వలన, వర్షాకాలం కూడా కావడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కావున, వెంటనే వాటిని ప్యాచ్ వర్క్ చేసి, బాగు చేయించవలసినదిగా కోరుచున్నాను.

34/173- 51 డివిజన్ లోని బసవతారక నగర్ నందు రెండు గదులతో చిన్న కమ్యూనిటీ హాలు కలదు. పెన్షన్లు ఇవ్వడానికి, డ్వాక్రా మీటింగ్స్ మరియు Skill Traning Programmes వంటి కార్యక్రమాలకు ఇది ఒక్కటే ఉండటం వలన చాలా ఇబ్బందిగా ఉంది. అలాగే దీనికి Toilets

కూడా లేవు. కావున, దీనికి పై అంతస్తు వేసి Bath rooms కట్టించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి ఎరుబోతు శ్రావణి, 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

35/174- 52వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరీ పేట నందు 7,000 కుటుంబాలు షుమారు 30,000 జనాభా మరియు 49వ డివిజనులో 15,000 జనాభా కలిగిన ఈ ప్రాంతము నందు పూర్తిగా బడుగు-బలహీన వర్గాలు మరియు SC, ST మైనారిటీ వర్గాలు నివాసం ఉంటున్నారు. ఈ ప్రాంతంలో మహిళలకు మరియు నిరుద్యోగులకు సరియైనటువంటి ఉపాధి లేక చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున, ఈ ప్రాంతంలో వీరి ఉపాధి కొరకు ఇక్కడ ఉపాధి పరిశ్రమ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

36/175- 52వ డివిజన్ ఇందిరానాయక్ నగర్ నూజివీడు రోడ్డుకు పడమర భాగంగా ఉన్నటువంటి కార్పోరేషన్ వారి ఖాళీ స్థలములో గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ షాపింగ్ కాంప్లెక్స్ లు, రెండవ మరియు మూడవ ఫ్లోర్ లు కళ్యాణమండపం నిర్మించినట్లైతే ఆ ప్రాంతం కమర్షియల్ ప్రాంతము అయినందున మన కార్పోరేషన్ కు పూర్తి ఆదాయం వస్తుంది. కనుక కాంప్లెక్స్, కళ్యాణమండపం నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

37/176- 52వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరీ పేట తమ్మిన దుర్గారావు నగర్, ఇందిరానాయక్ నగర్, నందమూరి నగర్, వడ్డెర కాలనీ, జామతోట, సీతారాంపురం కాలనీ మరియు G+3 అపార్టుమెంటు వెనుక భాగాన ఉన్నటువంటి ఖాళీ స్థలములు అన్నియు స్థలం యజమానులు స్థలాలలో మెరక చేయనందున మురుగు నీరు, వర్షపు నీరు వెళ్లి నిల్వ ఉండుట వలన ఆ ప్రాంతంలో నివాసం ఉన్నటువంటి ప్రజలు అనారోగ్యాలు మరియు అనేక ఇబ్బందులు పడుచున్నారు. కనుక, ఈ స్థల యజమానులు అక్కడ ఉన్నటువంటి రియల్ ఎస్టేట్ వ్యాపారులు స్థలాలు అమ్మడం కొనడం వలన లక్షలాది రూపాయలు స్థల యజమానులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మరియు మధ్యవర్తులకు లాభం చేకూరుతుంది. ఈ పైన తెలిపిన ప్రాంతాలు అన్నింటిలో అన్నింటికీ వేకెంట్ ల్యాండ్ టాక్స్ వేయనందున మన కార్పోరేషన్ కి లక్షలాది రూపాయలు నష్టం జరుగుతుంది. స్థలం అమ్మినా, కొనినా తప్పకుండా వేకెంట్ ల్యాండ్ టాక్స్ ఉంటేనే రిజిస్ట్రేషన్ చేసే విధంగా గౌరవ కమీషనరు గారు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయానికి ఆదేశాలు జారీ చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి వీరంకి కృష్ణ కుమారి, 11వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

38/177- మా 11వ డివిజన్ లో N.S.M స్కూల్ దగ్గర నుండి చిన్న వంతెన సెంటర్ రోడ్డునకు గతంలో ఎటువంటి పేరు లేదు. కనుక "వీరంకి డాంగే కుమార్ గారి" రోడ్డు అని పెట్టుటకు అనుమతి ఇవ్వవలసినదిగా కోరుచున్నాము.

**శ్రీమతి చోడిశెట్టి సుజాత, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

39/178- 17వ డివిజన్ లో కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు అంగన్ వాడి స్కూల్ నడుపుతున్నారు. వీరు మన నగరపాలక సంస్థకు ఎటువంటి అద్దె చెల్లించకుండా స్కూల్ పెట్టుకున్నారు. కొన్ని సం. ల నుండి కూడా ఉన్నది. 4 సం. ల నుండి నేను అనేక లెటర్స్ పెట్టాను. ఈ స్కూల్ ని ఖాళీ చేయించి కమ్యూనిటీ హాల్ ను గ్రీన్ ల్యాండ్ వద్ద SC, ST లు, నిరుపేదలు చిన్న చిన్న ఫంక్షన్స్ చేసుకోవడం క్రింద భాగం ఒక్కటే సరిపోదు కాబట్టి పై అంతస్తులో ఉన్నటువంటి అంగన్ వాడి స్కూల్ ను ఖాళీ చేయించవలెనని స్థానిక కార్పొరేటర్ గా కోరుతున్నాను. లోగడ ప్రతిపాదన కూడా పెట్టాను. తగిన చర్యలు తీసుకుంటాము అన్నారు. ఇంతవరకు ఆఫీసర్స్ ఏ విధమైన చర్యలు తీసుకోలేదు. కాబట్టి వెంటనే ఖాళీ చేయించవలెనని ప్రతిపాదన. ఖాళీ చేయించకపోతే నెలనెలా కార్పొరేషన్ వారికి Rent చెల్లించుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

40/179- 17వ డివిజన్ లో జరిగినటువంటి వర్క్స్ అంచనాల విలువను గోడ మీద నమోదు చేయు సందర్భములో కనీసం స్థానిక కార్పొరేటర్ పేరు ఎందుకు నమోదు చేయడంలేదో తెలియచేయవలెను. డివిజన్లో వేసిన రోడ్లు కానీ, ఇతర వర్కులకు కొన్ని వాటికి అంచనాలు గోడ మీద నమోదు కూడా చేయడం లేదు. డివిజన్లలో జరిగిన ప్రతి పనికీ గోడ మీద నమోదు చేయుట కొరకు అధికారులు తగిన చర్యలు తీసుకోవలెనని ప్రతిపాదన చేస్తున్నాను.

41/180- 17వ డివిజన్ లో వై.వి.రావు హాస్పటల్ రోడ్డు (పిచ్చయ్య స్ట్రీట్) నుండి NH-5ని (కృష్ణ లింక్ రోడ్డును) కలుపుతూ వంతెన నిర్మించమని మొదటి కౌన్సిల్ లో ప్రతిపాదన పెట్టడం జరిగినది. దానికి తీర్మానం O.K. చేశారు. బందరు రోడ్డు విపరీతమైన traffic దృష్ట్యా ఈ వంతెన నిర్మాణం వెంటనే జరగాలని స్థానిక కార్పొరేటరుగా ప్రతిపాదన పెడుతున్నాను.

42/181- 17వ డివిజన్ లో జార్జి పేటలో గ్రీన్ లాండ్స్ రోడ్డుకు మధ్యలో ఉన్న మట్టి రోడ్డుకి U.G.D లైను వేశారు. కానీ వాటర్ పైప్ లైను వెయ్యలేదు. SC, ST లు నివసించే ఏరియాలో water pipe line వెయ్యవలెనని స్థానిక కార్పొరేటరుగా ప్రతిపాదన చేస్తున్నాను.

43/182- 17వ డివిజన్ వై.వి.రావు హాస్పటల్ రోడ్డులో L&T వర్క్స్ పూర్తి అయిన వెంటనే side roads సహా వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టవలసినదిగా స్థానిక కార్పొరేటరుగా ప్రతిపాదన పెడుతున్నాను.

44/183- 17వ డివిజన్ లో అనేకసార్లు రోడ్లకు నేమ్ బోర్డ్స్ పెట్టమని కౌన్సిల్ లో ప్రతిపాదన పెట్టియున్నాను. ఇంతవరకు ఆ ప్రతిపాదన గురించి పట్టించుకున్నవారు లేరు. కాబట్టి ఈ ప్రతిపాదన ప్రకారంగా అయినా 17వ డివిజన్ లో రోడ్డుకు మొదలులో Name Boards పెట్టవలెనని డివిజన్ కార్పొరేటరుగా ప్రతిపాదన చేస్తున్నాను.

45/184- 17వ డివిజన్ లో బందరు కాలువ ఒడ్డున పున్నమ్మ తోట ఏరియాలో దోభీ ఖానా, పైడయ్య రోడ్డు చివర దోభీ ఖానా పూర్తిగా ధ్వంసం అయిపోయాయి. మొదటి కౌన్సిల్ లో ఈ రెండింటికీ ప్రతిపాదన పెట్టాను. ఇంతవరకూ దీని గురించి వర్క్ జరగలేదు. వెంటనే ఈ రెండు దోభీ ఖానాలు పూర్తి చెయ్యాలని స్థానిక కార్పోరేటరుగా ప్రతిపాదన చేస్తున్నాను.

**శ్రీ బొండా ఉమా మహేశ్వరరావు, ఎం.ఎల్.ఏ., విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం వారి ప్రతిపాదన:**

46/185- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కాపుల అభ్యున్నతి కోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాపు సంక్షేమ మరియు అభివృద్ధి కార్పోరేషన్ ను ఏర్పాటు చేసి వారిని ఆర్ధికంగా, ఉపాధి, విద్యాపరంగా చేయూతనివ్వడం జరుగుతున్నది. ఇప్పటివరకు సదరు కార్పోరేషన్ ద్వారా అనేక మంది ఆర్ధికంగా, ఉపాధి, విద్య పరంగా లబ్ది చేకూరడం జరిగింది. విజయవాడ నగరంలో గల కాపు సామాజిక వర్గ ప్రజలు మరియు కాపు సంఘాల వారు వారికి విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో కాపు భవనము నిర్మించవలసినదిగా కోరియున్నారు. ఈ భవన సముదాయములో చిన్న సమావేశములు, శుభకార్యాలకు ఉపయోగపడునని తెలియచేసినారు. ఈ కాపు భవన నిర్మాణము కోసం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిధిలో విజయవాడ నగరపాలక సంస్థకి చెందిన ఈ క్రింద తెలియచేయబడిన రెండు ఖాళీ స్థలములు కాపు భవనము నిర్మాణమునకు అనువుగా ఉన్నవి. ఈ రెండు కాపు భవనముల నిర్మాణము కాపు కార్పోరేషన్ వారి నిధులతో నిర్మించబడును.

| *వ. నెం.* | *డివిజన్* | *కాపు భవనము నిర్మించు ప్రదేశము* |
|---|---|---|
| 1 | 44 | 44 డివిజన్ మధురానగర్ గులాబీతోట అన్నా క్యాంటీన్ ఆనుకొని వున్న VMC ఖాళీ స్థలము. |
| 2 | 57 | 57 డివిజన్ బర్మా కాలనీ పాయకాపురం వద్ద గల VMC ఖాళీ స్థలము. |

కావున విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిధిలో రెండు కాపు భవనములు నిర్మించటం కోసం పై తెలిపిన విధంగా 44 మరియు 57 డివిజన్లలో గల VMC ఖాళీ స్థలములను కేటాయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి దాసరి మల్లేశ్వరి, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

47/186- 4వ డివిజన్ పరిధి లోని యారం వారి వీధిలో అంబేద్కర్ వీధి ఉన్నది. ఈ వీధిలో షుమారుగా 200 నుండి 300 మంది ప్రజలు ఉంటున్నారు. వీరికి రోడ్డు సరిగా లేక మెట్లు పూర్తిగా పాడైపోయి నడవటానికి వీలు లేని పరిస్థితి ఏర్పడింది. వృద్ధులు, చిన్నపిల్లలు నరకయాతన పడుతున్నారు. కొన్ని సందర్భాలలో రోడ్డు కూడా కనపడకుండా చీకటిగా ఉంటుంది. దానివలన ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కావున, త్వరితగతిన రోడ్డు వేసి మెట్ల నిర్మాణం చేపట్టి కాలువలు సరి చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

48/187- 4వ డివిజన్ పరిధి లోని కుమ్మరి బజార్ లో వాటర్ పైప్ లైను వేసినారు. రోడ్డు అంతా కొట్టడం వలన సైడు కాలువలు పూర్తిగా పాడైపోయినాయి. నీటి పారుదల లేదు. అడ్డ సందుల దగ్గర కల్వర్టులు పూర్తిగా పాడైపోయినాయి. నీరు నిల్వ ఉంటుంది. దుర్వాసన వస్తుంది. కావున సైడ్ కాలువలు, కల్వర్టులు, రోడ్లు రిపేరు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

49/188- 4వ డివిజన్ లో VMC Ele.School, Machavaram నందు 320 మంది 1 నుండి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం మరియు ఉర్దూ మీడియం విద్యార్థులు చదువుతున్నారు. 3వ తరగతి నుండి 5వ తరగతి వరకు రెండు సెక్షన్లు ఉన్నవి. పాఠశాలలో 8 తరగతి గదులు మాత్రమే ఉన్నవి. ఇంగ్లీషు మీడియంకు 8, ఉర్దూ మీడియంకు 1, H.M. Room కావలసి ఉండగా ఉర్దూ సెక్షన్ మరియు H.M. Room రెండు లేవు. ఉర్దూ సెక్షన్ Room లేక బయట నడుపుచున్నారు. స్టూడెంట్స్ కి మధ్యాహ్న భోజనం వండడానికి కూడా ఎటువంటి సదుపాయము లేదు. కావున క్రొత్తగా నిర్మించబడిన భవనము నందు ప్రాథమిక పాఠశాలకు అవసరమైన తరగతి గదులను మంజూరు చేయగలరని ప్రతిపాదిస్తున్నాను.

50/189- 4వ డివిజన్ పరిధి లోని కార్మికనగర్ లో అంగన్వాడీ స్కూల్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించుచున్నారు. కమ్యూనిటీ హాలు స్లాబ్ పెచ్చులు ఊడి పోతుంది. ఇక్కడికి చిన్న పిల్లలు వస్తుంటారు. కాబట్టి, ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉన్నది. కావున, కమ్యూనిటీ హాలును పూర్తిగా పడగొట్టి దీని ప్లేసులో G+1 భవనం కమ్యూనిటీ హాలు నిర్మించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

51/190- 4వ డివిజన్ పరిధి లో గల బెత్లెహెంనగర్ చిన చర్చి రోడ్డు చివర కార్పోరేషన్ స్థలంలో మరుగుదొడ్లు ఉన్నాయి. దీని ప్రక్కన ఉన్న కార్పోరేషన్ కు సంబంధించిన స్థలంలో 3 కుటుంబాలు నివాసం ఉంటున్నారు. వీరికి ఇంటిపన్ను, కరెంటు బిల్లు ఉన్నాయి. ఈ కార్పోరేషన్ స్థలంలో నివాసం ఉంటున్న 3 కుటుంబాల వారిని ఖాళీ చేయించి వేరొక చోట ఇల్లు కేటాయించి కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేయించవలసినదిగా కోరుతున్నారు. మరియు ఆ రోడ్డు హైటు పెంచి రోడ్డు వేసి డ్రైనేజీ కనెక్షన్ కూడా ఇవ్వవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

52/191- 4వ డివిజన్ పరిధిలోని కార్మికనగర్ చివర నుండి బెత్లెహెంనగర్ కు వెళ్ళే మార్గములో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కొంతవరకు మాత్రమే ఉన్నది. తరువాత ఉన్న ప్రజలకు అండర్ గ్రౌండ్ సౌకర్యం లేదు. కావున, ప్రజలందరికీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సౌకర్యం కల్పించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

53/192- 4వ డివిజన్ పరిధిలోని పడవుల రేవు సెంటర్ నుండి బెత్లెహెంనగర్ కు వెళ్ళే దారిలో దేవినేనినగర్ కొండ ప్రాంతం ఉన్నది. కొండ ప్రాంతములో ఇదివరకే రోడ్డు వేసి ఉన్నది. అక్కడ నుండి రోడ్డును పొడిగించవలెను. నడవలేక వృద్ధులు, పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారు.

ఒక్కొక్కసారి కాలు జారి క్రింద పడిపోయిన పరిస్థితులు ఉన్నాయి. కావున, ఈ కొండ ప్రాంతములో రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి బుగత ఉమా మహేశ్వరి, 56వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

54/193- 56వ డివిజన్ లో బ్లాక్ నెం.G-407లో కొవ్వాడ వెంకట నారాయణ గారు “అమ్మ ప్రేమ ఆదరణ సేవ సంస్థ” పేరున వృద్ధులు, వికలాంగులకు ఎటువంటి లాభాపేక్ష లేకుండా 8 సంవత్సరాల నుండి వారికి భోజనం, వసతి సదుపాయాలను కలుగచేయుచున్నారు. ఒకే ఫ్లాటు అగుటవలన వారు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున, వారికి వాంబే కాలనీ లో ఎక్కడో ఒక చోట స్థలం కేటాయించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వెణుతురుమిల్లి హరనాథ స్వామి, 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

55/194- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని లేఅవుటు చేయని ఖాళీ స్థలములలో స్థల యజమానికి బిల్డింగు ప్లాను అప్రూవల్ కొరకు మార్కెట్టు రేటు మీద 14 శాతము ఓపెన్ స్పేస్ ఛార్జీలు కట్టవలసి వచ్చుచున్నది. దీనివలన ఎక్కువ మంది ఓపెన్ స్పేస్ ఛార్జీలను చెల్లించలేక అక్రమ కట్టడాలు కట్టుచున్నారు. అందువలన నగరపాలక సంస్థ విధించు 14 శాతము ఓపెన్ స్పేస్ ఛార్జీలలో కొంత రాయితీని ఇచ్చినచో అనధికారిక కట్టడములు తగ్గుతాయని, కనుక నగరపాలక సంస్థ పరిధిలోని లేఅవుటు చేయని ఖాళీ స్థలములకు ఓపెన్ స్పేస్ ఛార్జీలను 14 శాతము నుండి 7 శాతమునకు తగ్గించుటకు తీర్మానించవలసినదిగా కోరడమైనది.

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

56/195- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీ పేటలో పేద, మధ్య తరగతి ప్రజలు నివసిస్తూంటారు. మంచినీళ్ళు సరిగ్గా రాక ప్రజలు చాలా ఇబ్బందులు పడుచున్నారు. 10 **బోరింగులు కావాలి. కంసాలీ పేటలో 3 రిగ్ బోరింగులు కావాలి. ప్రజలు ప్రతిరోజు కూలి పనికి వెళ్ళే వాళ్ళు ఎక్కువ మంది ఉన్నారు. కాబట్టి బోరింగులు వేయించవలసినదిగా** ప్రతిపాదించుచున్నాను.

57/196- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీ పేటలో మెయిన్ రోడ్ మీద అరుగులు కట్టి, కార్లు పెట్టి ఆక్రమణకు గురవుతున్నది. ఎర్రకట్ట ధనేకుల వెంకటేశ్వర రావు ర్యాంప్ డౌన్ కుడి ప్రక్కన మంచినీటి పైప్ లైన్ నిమిత్తము ఇళ్ళు తీస్తే మళ్ళీ ఇళ్ళు కట్టేసి ఎర్రకట్ట స్థలాన్ని కొంతమంది ప్రజలు అమ్మేసుకుంటున్నారు. వెంటనే టౌన్ ప్లానింగ్ అధికారులు Encroachment లను తొలగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

58/197- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీ పేటలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు పొంగి పొర్లుతున్నాయి. UGDలో ఎక్కడ సిల్ట్ అక్కడే ఆగిపోయింది. 1500 UGDల బిళ్ళలు ఉన్నాయి. వీటన్నింటినీ Airtech machine తో క్లీన్ చేయించవలసినదిగా కోరుచున్నాము. కంసాలీపేటలో కూడా UGDలు పొంగి పొర్లుతున్నాయి. Jet Airtech machine తో అన్ని UGD బిళ్ళలు తీసి సిల్ట్ అంతా తీయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

59/198- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీ పేట మరియు కంసాలీపేటలో చాలా చోట్ల కరంటు స్తంభాలు లేక పేద ప్రజలు చాలా ఇబ్బందులు పడుచున్నారు. మహంకాళికమ్మ గుడి రోడ్డు చివర కుడి ప్రక్కన కరంటు స్తంభాలు లేక ప్రజలు చీకటిలో నడవటానికి భయపడుతున్నారు. కంసాలీపేటలో 5 స్తంభాలు మరియు పాత రాజరాజేశ్వరీ పేటలో 15 స్తంభాలు వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి దోమకొండ జ్యోతి, 7వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

60/199- 7వ డివిజన్ లోని అట్లూరి పరమాత్మమ్మ వీధి గుహల పైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సగం మాత్రమే అయి ఉన్నది. కావున, మిగిలిన సగం పనిని పూర్తి చేయవలసినదిగా కోరుచున్నాము.

61/200- 7వ డివిజన్ లోని రావి చెట్టు దగ్గర గల చలసాని వారి వీధి, గంగానమ్మ వీధి వరకు కొండ పైకి మెట్ల మార్గం పూర్తిగా పాడైపోయినవి. కావున సగ భాగం ర్యాంపు గాను, మరి సగ భాగం మెట్ల మార్గం వేయవలసినదిగా కోరుచున్నాము.

62/201- 7వ డివిజన్ లోని బోయపాటి మాధవరావు వీధిలో AP క్యాస్ట్రల్ ప్రక్క సందు కొండపై మెట్ల మార్గము పూర్తిగా పాడైపోయినది. దానివలన ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున త్వరితగతిన వాటిని వేయవలసినదిగా కోరుచున్నాము.

**శ్రీ యండి. నజీర్ హుస్సేన్, 10వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

63/202- విజయవాడ నగరపాలక సంస్థ 10వ డివిజన్ నందు గల ధనేకుల వారి వీధి చివరన 80 మీటర్లు C.C. రోడ్డు వేయలేదు. ఈ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున మిగిలిన భాగం 80 మీటర్లు C.C. రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

64/203- విజయవాడ నగరం 10వ డివిజన్ లోని రఘు గార్డెన్స్ రోడ్డు గోతులు పడి చాలా అధ్వాన్నంగా ఉన్నది. కావున ఈ రోడ్డును C.C. రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

65/204- విజయవాడ నగరపాలక సంస్థ 10వ డివిజన్ నందు గల యలమంచిలి వెంకటప్పయ్య వీధి సగం వరకు C.C. రోడ్డు వేసి ఉన్నారు. మిగిలిన భాగం కాకుండా C.C. రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

66/205- విజయవాడ నగరపాలక సంస్థ 10వ డివిజన్ నందు గల కరివేపాకు తోటలోని నాలుగు రోడ్లు గోతులు పడి చాలా అధ్వాన్న స్థితిలో ఉన్నది. ఈ ప్రాంతము నందు B.T. రోడ్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

67/206- 10వ డివిజన్ లోని నేతాజీ రోడ్డు అయ్యప్పనగర్ లో సగం భాగం C.C. రోడ్డు వేసి ఉన్నారు. మిగిలిన సగ భాగం చాలా దురావస్థలో ఉన్నది. కావున ఈ మిగిలిన సగ భాగాన్ని C.C. రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

68/207- 10వ డివిజన్ లోని కొల్లి వెంకటేశ్వర రావు వీధి గత 20 సం.లుగా ఎటువంటి అభివృద్ధి జరగలేదు. ఈ వీధి వారు తమ రోడ్డును C.C. రోడ్డు వేయవలసినదిగా కోరుతున్నారు. కావున, ఈ రోడ్డును C.C. రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

69/208- 10వ డివిజన్ నందు గల అయ్యప్పనగర్ లోని నెహ్రూ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ క్రొత్తగా అమృత్ పథకంలో వేసినారు. ఈ రోడ్డు మొత్తము అయ్యప్పనగర్ మెయిన్ రోడ్డు నుండి వెంకట గణేష్ నగర్ కాలనీ వరకు C.C. రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

70/209- 10వ డివిజన్ నందు గల VMC వారి కోనేరు రాజా రామ్మోహన్ రావు Gym Center నందు స్థానికంగా ప్రజలకు ఎటువంటి సౌకర్యము లేనందున ప్రస్తుతం అది డ్వాక్రా మహిళల కోసం ఇవ్వటం జరిగింది. అయ్యప్పనగర్ మరియు 10వ డివిజన్ ప్రజలకు ఏదైనా శుభకార్యం చేసుకొనుటకు తగిన సౌకర్యం లేనందున ఈ కమ్యూనిటీ హాలుపై మరియొక Floor నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ చెన్నుపాటి గాంధి, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

71/210- 13వ డివిజన్ లోని బందరు రోడ్డులో ఉన్నటువంటి ఇస్రాయిల్ పేట చర్చి రోడ్డు నందు U.G.D. లైను వేసి వున్నారు. దీనిని బందరు రోడ్డు నుండి గుప్తా కళ్యాణమంటపం రోడ్డు, బందరు రోడ్డు K.F.C ముందు నుండి Trend set వరకు కలపవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

72/211- 13వ డివిజన్ లోని కళానికేతన్ వెనుక భాగంలో ఉన్న రోడ్డు వర్షం వచ్చినప్పుడు ఆ నీరు వెళ్ళడానికి దారి లేక అక్కడ స్థానికంగా ఉన్న ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. కనుక ఆ రోడ్డును వైడనింగ్ చేసి, డౌన్ లో ఉన్న రోడ్డును ఎత్తు పెంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

73/212- 13వ డివిజన్ లోని పటమటలంక మెయిన్ రోడ్ నేషనల్ హై వే నుండి మరియు రామాలయం ప్రక్కన చెన్నుపాటి శేషగిరిరావు రోడ్డు చేపల మార్కెట్ వెళ్ళు రోడ్డు వరకు మెయిన్ రోడ్డు లో ఉన్న డివైడర్ ని తొలగించి కార్లు, స్కూటర్లు వెళ్ళుటకు వీలుగా డివైడర్ కట్ చేసి పటమటలంక మెయిన్ రోడ్డు విస్తరించుటకు మరియు డ్రైన్స్ నిర్మాణం, మెయిన్ రోడ్డును కూడా వేయుటకు ప్రతిపాదించుచున్నాను. గతంలో తీర్మానం చేసినా కూడా కార్యరూపం దాల్చలేదు.

74/213- 13వ డివిజన్ లోని Good Morning Tea Stall చంద్రబాబు నాయుడు కాలనీ ప్రక్కన ఉన్న రోడ్డుకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ వేసి, అక్కడ నుండి ఫీడర్ రోడ్డు నుండి S.V.S

కళ్యాణమంటపం ముందుగా పటమటలంక మెయిన్ రోడ్డు వరకు కొత్త లైను వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

75/214- 13వ డివిజన్ లోని Jyothi Convention ప్రక్కన ఉన్న రోడ్డునకు ఆవుల బెడద చాలా కాలం నుండి ఉన్నదని గతంలో తీర్మానం చేసి ఆమోదించటం జరిగింది. ఇంతవరకు అధికారులు తగు చర్యలు తీసుకోలేదు. స్థానిక ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. వాటిని వెంటనే తరలించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

76/215- 13వ డివిజన్ లోని శ్యామ్ నగర్ మెయిన్ రోడ్డు చాలా పల్లంగా ఉన్నది. వర్షపు నీరు నిలిచి స్థానికులకు ఇబ్బందికరంగా ఉంది. కనుక, దానికి ఫుడ్ ప్లాజా వద్ద నుండి శేష సాయి కళ్యాణమంటపం వరకు C.C. రోడ్డు వేయుటకు స్థానికులు అడిగినందున ప్రతిపాదించుచున్నాను.

77/216- 13వ డివిజన్ నందు పకీర్ గూడెంలో గతంలో O.D.A. వ్యవస్థ ఉన్నప్పుడు కమ్యూనిటీ హాలు చిన్నది నిర్మించుట జరిగినది. ప్రస్తుతం అందులో అంగన్వాడీ నడుస్తున్నందువలన చాలా ఇరుకుగా ఉన్నది. కనుక దీనిని తొలగించి ఆ స్థానంలో G + 2 కమ్యూనిటీ హాలు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

78/217- 13వ డివిజన్ లోని Green Land వెనుక S.C కమ్యూనిటీ వారు ఎక్కువగా ఉన్నందున వారు శుభకార్యములు చేసుకొనుట మరియు దిన కార్యములు నిర్వహించుట రోడ్లపై చేసుకుంటున్నారు. కావున S.C కమ్యూనిటీ వారికి కమ్యూనిటీ హాలు గానీ లేదా రేకుల షెడ్డు గానీ నిర్మించుటకు ప్రతిపాదించుచున్నాను.

79/218- 13వ డివిజన్ లోని గుప్తా కళ్యాణమండపం ప్రక్కన ఉన్నటువంటి A+ గేటు ఎదురుగా ఉన్న రోడ్డు ఆచార్య రంగా నలందా గేటు వరకు పాడైపోయి ఉన్నది. దానిని B.T. రోడ్డు వేయుటకు మరల దాని పైన ఉన్నటువంటి XXX ఇడ్లీ పాక వరకు B.T రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

80/219- 13వ డివిజన్ నందు Jyothi Convention Signal దగ్గర నుండి ప్రగతినగర్ మెయిన్ రోడ్ A1 కళ్యాణమంటపం వరకు మెయిన్ రోడ్డు పాడైపోయి ఉన్నందున దానికి ఇరువైపులా వైడనింగ్ చేసి C.C. రోడ్డుగా మార్చుటకు ప్రతిపాదించుచున్నాను.

81/220- 13వ డివిజన్ లోని పకీర్ గూడెం స్క్రూ బ్రిడ్జి మధ్య ఉన్నటువంటి ఫీడర్ రోడ్డు బందరు కాలువ నుండి పకీర్ గూడెం జంక్షన్ వరకు గతంలో డ్రైనేజీ లైను వరకు త్రవ్వినారు. కనుక అక్కడ చాలా ఇబ్బందిగా ఉన్నందున C.C. రోడ్డు వేసి అక్కడ ఉన్న చౌక డిపో మరియు పకీర్ గూడెం వారికి ఇబ్బంది లేకుండా చేయగలరని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి గుర్రం కనకదుర్గ, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

82/221- Sub = R.C. A3-17564/1999

కె.ఎల్.రావు నగర్ కార్మెల్ చర్చి ఎదురు గల ఖాళీ స్థలం రిజిస్ట్రేషన్ కొరకు.

L.P.No.97/66, R.S.No.147/2, రివైజ్డు L.P.No.118/66, Door No.5-7/3-3/B3, 5-7/3-4, 5-7/2-2/17, 5-7/2-2/16 ఈ నాలుగు డోర్ నెంబర్ల మధ్య గల పబ్లిక్ టాయిలెట్స్ ఖాళీ స్థలం 1999 సం. బత్తుల వెంకట దుర్గా ప్రసాద్, తండ్రి.నాగేశ్వర రావు గారు ఆక్షన్ ద్వారా కొనుగోలు చేసియున్నారు. కానీ ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేయలేదు. వారు మరణించినందున వారి భార్య అయిన బత్తుల బేబీ సరోజినీ గారికి రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా కోరుచున్నాము. వీరు నగరపాలక సంస్థ వారికి ఏమైనా బకాయి ఉన్నచో ఆ సొమ్మును కూడా చెల్లించెదరు.

83/222- 2) తమ్మిన కృష్ణా వీధి, 3) రాజీవ్ శర్మ నగర్ వీధి, 4) రాజగిరి సింహాచలం వీధి, 5) లలితాంబిక వీధి. 30వ డివిజన్ క్రింది భాగంలో గల ఈ నాలుగు వీధులకు C.C. రోడ్లు, సైడ్ డ్రైన్లు వేయుటకు ప్రతిపాదన.

84/223- 6) రామారావు వీధి,7) S.D.A చర్చి వీధి,8) వీరమ్మ వీధి ,9) రాముల వారి వీధి, 10) ముక్కా అప్పారావు వీధి, 11) అంబటి సముద్రాల వీధి, 12) ఉప్పు వెంకట నారాయణ వీధి, 13) M.R. లక్ష్మణ రావు వీధి, 14) బీమన బాపయ్య వీధి, 15) రాజనాల కాంతారావు వీధి,16) బలగం శెట్టి వారి వీధి, 17) విశ్వ బ్రాహ్మణ వీధి, 18) ఈది బాబూరావు వీధి, 19) బొప్ప రాములు వీధి, 20) రామాలయం వీధి, 21) గంగరాజు కోరి వీధి, 22) తిరపతమ్మ వారి వీధి. 30వ డివిజన్ లో గల కొంత ప్రాంత వీధులకు C.C. రోడ్లు వేయుటకు ప్రతిపాదన చేయుట జరిగినది.

**శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

85/224- 14వ డివిజన్ లోని రుద్ర భూమికి తూర్పున కొత్త STP కి ఆగ్నేయముగా ఉన్నటువంటి ఖాళీ స్థలములో 2 ఎకరములను క్రైస్తవుల స్మశానానికి VMC వారు కేటాయించినందున హిందూ స్మశానవాటికకు దక్షిణముగా ఉన్నటువంటి పాత క్రైస్థవ స్మశానవాటిక ఆక్రమణలకు గురి అగుచున్నందున 14వ డివిజన్ లోని ప్రజలకు ఎలాంటి క్రీడా స్థలం లేనందున సదరు స్థలాన్ని క్రీడా స్థలానికి కేటాయించి అభివృద్ధి పరచగలరు.

86/225- 14వ డివిజన్ లోని VM రంగా గారి పార్కును అన్న క్యాంటీన్ కొరకు పాక్షికంగా తొలగించినందువలన సదరు పార్కును యధావిధిగా త్వరితగతిన నిర్మాణము చేయగలరు.

87/226- విజయవాడ నగరం లోని నిరుద్యోగులైనటువంటి SC, ST, BC కాపు, మైనార్టీ యువతీ యువకులు వ్యాపార నిర్వహణ కొరకు ఋణము పొందుటకు అర్జీ నందు తాము వ్యాపారం నిర్వహించు ప్రదేశమునకు దగ్గరలోని బ్యాంకు శాఖ పేరును నమోదు చేసుకొని ఉన్నారు. వారు నమోదు చేసుకున్నటువంటి బ్యాంకు శాఖ కాకుండా వేర్వేరు ప్రాంతాలలోని బ్యాంకు

శాఖలకు అర్జీలు పంపించి ఉన్నందున ఆయా బ్యాంకు శాఖాధిపతులు తమ శాఖ ఉన్నటువంటి ప్రాంతాలలో వ్యాపారం నిర్వహించు వారికి మాత్రమే ఋణాలు మంజూరు చేయగలము అని చెప్పుచూ అర్హులైనటువంటి లబ్దిదారులకు ఋణాలు మంజూరు చేయనందున అర్హులైన లబ్దిదారులందరికీ బ్యాంకుల వారు వెంటనే ఋణాలను మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించటమైనది.

88/227- విజయవాడ నగరములోని UGD పంపింగ్ స్టేషన్ల నుంచి రామలింగేశ్వర్ నగర్ లోని STP కి వెళ్ళే పైపు లైన్ల కొరకు, UGD ట్రంక్ లైను కొరకు, పెద్ద డ్రయిన్ల నిర్మాణం కొరకు, డంపర్ బిన్లు పెట్టుట కొరకు, నడక కొరకు, పచ్చదనం కొరకు భావి తరాల అవసరాలను గమనము లోనికి తీసుకుని కృష్ణా నది వరద ముంపు నివారణకు నిర్మిస్తున్నటువంటి రక్షణ గోడకు ప్రక్కగా అవసరమైన మేరకు రోడ్డును ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు మరియు వై.ఎస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:</u>**

89/228- SC, ST, BC Minority loans (subsidy) విషయములో బ్యాంకర్లు ప్రజలను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. బ్యాంకర్స్ తో మాట్లాడి ప్రజలకు లోన్లు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించడమైనది.

90/229- నగర పరిధిలో అభివృద్ధి పనులన్నీ నత్తనడకన సాగుతున్నాయి. త్వరితగతిన పూర్తయ్యేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించుచున్నాను.

91/230- నగర వ్యాప్తంగా 59 డివిజన్లలో సిబ్బంది కొరతతో శానిటేషన్ చాలా అధ్వాన్నమైన పరిస్థితుల్లో ఉంది. కనుక చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

92/231- Default group లను running లోకి తెస్తాం అంటూ one time settlement గా కొంత అమౌంట్ reduction తో Group వారితో డబ్బు కట్టించుకొని 6 నెలలు కానీ, సంవత్సరం కానీ పొదుపులు కట్టుకుంటే తప్పక లోన్ ఇస్తాం అని చెప్పి loan time కి Group లను నానా ఇబ్బందులు పెడుతున్నారు. కనుక, చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ కాకు మల్లికార్జున యాదవ్, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

93/232- విజయవాడ నగర ప్రజలకు ఇంటిపన్ను డిమాండ్ నోటీసులను 6 నెలలకి ఒకసారి జారీ చేసి పన్నులను వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలనీ మరియు వడ్డీని మాఫీ చేయుటకు ప్రభుత్వానికి సిఫార్సు చేసి రద్దు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ చెన్నుపాటి గాంధి, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

94/233- 13వ డివిజన్ బృందావన్ కాలనీ నందు గల ప్రజలు కరంటు హెచ్చుతగ్గుల వలన చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున, ఈ ప్రాంతములో సబ్-స్టేషన్ నిర్మాణము కొరకు

80 గజముల నగరపాలక సంస్థ వారి ఖాళీ స్థలము కలదు. ఇది నిరుపయోగముగా ఉన్నది కనుక కేటాయించుటకు ప్రతిపాదించుచున్నాను.

95/234- విజయవాడ నగరపాలక సంస్థ లో గతంలో ఇంటి పన్నులు నగరపాలక సంస్థ ద్వారా డిమాండ్ నోటీసులు జారీ చేయుట జరిగేది. కానీ ఈ మధ్య కాలంలో C.D.M.A విధానం ద్వారా సంవత్సరమునకు ఒకేసారి డిమాండ్ నోటీసు ఇవ్వటం మరియు Monthly Interest విధానం వల్ల ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వచ్చినది. కావున, దీనిని పాత పద్ధతి ద్వారానే పన్ను డిమాండ్ నోటీసు ఇవ్వటం మరియు 6 నెలలకే పన్ను విధించటం చేయవలసినదిగాను దీనిని నగరపాలక సంస్థ పరిధి లోనే ఉంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి కె.నాగ వెంకట శేషారాణి, 5వ వార్డు మెంబరు మరియు చైర్మన్ గారు ఈ క్రింది ప్రతిపాదనను సమగ్ర నగరాభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.3, తేది.20-06-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

96/235- 5వ డివిజనులో 4 గ్రూపులకి 3 వేలు, 2 వేలు, ఋణ మాఫీ పడలేదు. M.L.A., గారి దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగింది. ఋణ మాఫీ చేయవలసినదిగా ప్రతిపాదన.

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు, 25వ వార్డు మెంబరు మరియు డిప్యూటీ చైర్మన్ గారు ఈ క్రింది ప్రతిపాదనను సమగ్ర నగరాభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.4, తేది.20-06-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

97/236- కాళేశ్వర రావు మార్కెట్టుకి ఆపోజిట్ లో ఉన్న ఫ్లై-ఓవర్ ప్రక్కన కాలువ ఒడ్డున ఉన్న మరుగు దొడ్లు నిరుపయోగముగా ఉన్నాయి. వాటిని బాగు చేయవలసినదిగా మరియు విజయవాడ నగరములో ఎక్కడెక్కడ అయితే పాడయిపోయి ఉన్న మరుగు దొడ్లను రిపేర్ చేయించి ఉపయోగపడే విధముగా చేయాలని ప్రతిపాదన.

**శ్రీమతి దోమకొండ జ్యోతి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను సమగ్ర నగరాభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.5, తేది.20-06-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

98/237- మొగల్రాజపురం 7వ డివిజనులో కరంటు బావి వద్ద మున్సిపల్ పార్కు ఉన్నది. ఆ పార్కుకి ఫెన్సింగ్ లేదు. అందువలన పార్కులో కార్లు మరియు ఇతర వాహనములు పెట్టుచున్నందువలన పార్కు నిరుపయోగముగా ఉన్నది. కావున, ఆ పార్కు స్థలము చుట్టూ ఫెన్సింగ్ వేసి పార్కును అభివృద్ధి చేయుటవలన అక్కడి ప్రజలకు ఉపయోగపడునని తెలియచేయుచున్నాను.

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను సమగ్ర నగరాభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.6, తేది.20-06-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

99/238- 49వ డివిజను పాత రాజరాజేశ్వరీ పేటలో చాలా మంది గ్రూపులకి ఋణ మాఫీ పడలేదు. పేద ప్రజలు చాలా ఇబ్బందులు పడుచున్నారు. కనుక, ఋణ మాఫీ చేయాలని ప్రతిపాదన.

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను సమగ్ర నగరాభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.7, తేది.20-06-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

100/239- 49వ డివిజను సైడ్ డ్రైన్స్ మీద మెట్లు కట్టి రోడ్లను ఆక్రమించేస్తున్నారు. పాత రాజరాజేశ్వరీ పేట మెయిన్ రోడ్ లో స్టెప్స్ కట్టేస్తున్నారు. కనుక, రోడ్ల ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను సమగ్ర నగరాభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.8, తేది.20-06-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

101/240- ఎర్రకట్ట పైపు లైను నిమిత్తము హౌసెస్ రిమూవల్ చేస్తే మళ్ళీ యధావిధిగా హౌసెస్ కట్టేస్తున్నారు. దయచేసి ఖాళీ చేసి పార్కును లేదా వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.10, తేది.13-07-2018 నందు వరుస నెం.1, 3 ఆమోదిస్తూ, వరుస నెం.2ను ఎస్.రాము రోడ్డును నంద్యాల దశరధ రామయ్య రోడ్డుగా సవరిస్తూ ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

102/241- 28వ డివిజన్ లోని హెచ్.ఐ.జి. డూప్లెక్స్ ఏరియాలో నివసించే ప్రజల కోరిక మేరకు ప్రగతి న్యూ హెచ్.ఐ.జి. హౌసింగ్ బోర్డు కాలనీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు పంపించిన విజ్ఞాపన మేరకు వీధి పేర్లను పెట్టమని కార్పోరేషన్ వారిని కోరుచున్నాను. మరియు ఈ లెటరుతో పాటు రూ.1,01,116/-లు, తేది.27-11-2017 సెంట్రల్ బ్యాంకు అఫ్ ఇండియా డిమాండ్ డ్రాఫ్ట్ ను జతపరచుచున్నాను.

| *వ. నెం.* | *ఇంటి నెం.* | *ప్రతిపాదించిన రోడ్డు పేరు* |
|---|---|---|
| 1 | 448-466 | చౌట జనార్ధన రావు రోడ్డు |
| 2 | 505-523 | నంద్యాల దశరధ రామయ్య రోడ్డు (ఎస్.రాము రోడ్డు) |
| 3 | 15-28 | బోర పాండురంగా రావు రోడ్డు |

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.15, తేది.13-07-2018 నందు ఆమోదించినారు కనుక కౌన్సిల్ వారి ముందుంచడమైనది:-**

103/242- 28వ డివిజన్ పరిధి లోని క్రాంబ్వే రోడ్డుకు అనుకొని ఉన్న కెనరా బ్యాంకు రోడ్డులో నివాసం ఉంటున్న ఆత్మకూరి శివ శంకరరావు గారు 2017 ఆగష్టులో స్వర్గస్థులైనారు. కావున ఆ ప్రాంత ప్రజల చేత సంతకములతో కూడిన లెటర్ లో మా బజారుకు "ఆత్మకూరి శివ శంకరరావు వీధి" గా నామకరణం చేయాలని కోరినారు. కావున పైన పేర్కొన్న పేరు పెట్టాలని ప్రతిపాదించుచున్నాను.

